
ప్రజాశక్తి
మంగళవారం 15 ఏప్రిల్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





వక్ఫ్ చట్టాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే...

కోటమిట్ట నుంచి గాంధీబొమ్మ వరకు ముస్లిముల భారీ ర్యాలీ



ప్రజాశక్తి-నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం 2025 వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా జెఏసి ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు నగరంలో ముస్లిములు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి జిల్లా నలుమూలల నుంచి ముస్లిములు భారీగా తరలొచ్చారు. వక్ఫ్ చట్టాన్ని రద్దు చేయాలి, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలి అనే నినాదాలతో నగర పుర కోటమిట్ట, జెండా వీధి, పెద్ద బజార్, వీఆర్సి, గాంధీ బొమ్మ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం ర్యాలీని ఉద్దేశించి జెఏసి నాయకులు మౌలానా ఇలియాజ్ మాట్లాడుతూ వక్ఫ్ చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకమని కొత్త వక్ఫ్ చట్టాన్ని వెనక్కి తీసుకొనే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జెఏసి నాయకులు షకీల్, సమీద్, కరీం, వివిధ రాజకీయ పార్టీల జిల్లా మైనారిటీ నాయకులు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్కె రషీద్, కమిటీ సభ్యులు చాన్‌బాషా, పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై మరో భారం..!

అంగన్‌వాడీల మెడపై ప్రభుత్వం కత్తిపెడుతోంది..కనీస సదుపాయాలు లేకుండా అనేక పనులు అప్పగిస్తూ, చేస్తారా? చేయరా? అంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఉన్నతా ధికారులు అటు, ఇటుగా మాట్లాడుతున్నా జిల్లాఅధికారులు మాత్రం చేయాల్సిందేనంటూ బెదిరింపులకు దిగుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం అందిస్తున్న గౌరవ వేతనానికి, అంగన్‌వాడీ ఆయాలు, వర్కర్లు చేస్తున్న పనికి సంబంధం ఉండడం లేదు.. ప్రభుత్వం అన్ని కార్యక్రమాలకు వీరిని ఉపయోగించు కుంటున్నాయి. అయినప్పటికీ కుటుంబ అవసరాల కోసం బాధ్యతగా పనిచేస్తున్నారు. తాజాగా ఈనెల ఒకటో తేదీ నుంచి పిల్లలు, అంగన్‌వాడీ సిబ్బంది ఫేస్ యాప్‌లో రికార్డు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సిబ్బంది వద్ద ఉన్న సెల్‌ఫోన్లు పనిచేయడం లేదు. నెట్ సరిగా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. తమకు జీతాలు పెంచి, ల్యాప్‌ట్యాప్‌లు ఇస్తే పనిచేయడానికి ఇబ్బంది లేదని అంగన్‌వాడీలు అంటున్నారు....



అంగన్‌వాడీల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

- ఫేస్ యాఫ్ చేయాలంటే హుకుం
- పనిచేయని సెల్‌ఫోన్లు
- నెట్ అందుబాటులో ఉండదు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అంగన్‌వాడీలకు ఇస్తున్న అరకొర జీతాలను పెంచాలని డిమాండ్ పెరుగుతున్న ప్రతిసారి ప్రభుత్వం వారిపై అదనపు భారాలు మోపుతోంది. తాజాగా ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఫేస్ యాఫ్ రికార్డ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లా వ్యాపితంగా 2900 అంగన్ వాడీ కేంద్రాలున్నాయి. ఇందులో 210 వరకు మినీ అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయి. అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయాలు సుమారు 5400 మంది పనిచేస్తున్నారు. మినీ కేంద్రాల్లో కేవలం టీచర్లు మాత్రమే పనిచేస్తున్నారు. టీచర్లకు రూ.11,500, ఆయాలకు రూ.7000 జీతంగా ఇస్తున్నారు. ఉదయం 8 నుంచి 12 గంటల వరకు కేంద్రాలు నడుస్తున్నాయి. పిల్లలను తీసుకొచ్చి భోజనం, గుడ్డు, పాలు ప్రతి రోజూ అందిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం అంగన్‌వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు అందించారు. ప్రతి రోజూ 2 జిపి నెట్ సదుపాయం కల్పించారు. ఇందులో ప్రతి రోజూ రెండు యాఫ్‌లు చేయాల్సి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమాచారం ఇస్తారు. ఇందులో పిల్లల బరువు, హాజరు, మీటింగ్‌లు జరిగితే వివరాలు, ప్రతి ఇంటికీ వెళ్లి కిట్స్ అందించే విషయాలు అన్ని యాఫ్‌ల్లో చేస్తారు. ఒకే అంశాలను రెండు యాఫ్‌ల్లో చేయడం ఇబ్బంది అయినప్పటికీ అందరూ తప్పని సరిగా చేస్తున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మరో కొత్త యాఫ్ తీసుకొచ్చింది.

ఒకటి నుంచి పేస్ యాఫ్ అమలు

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల ఒకటో తేది నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో పేస్ యాఫ్ అమల్లోకి తీసుకొచ్చింది. దీని అమలు ఇబ్బందిగా ఉంటుందని అంగన్‌వాడీలు చెబుతున్నారు. మూడేళ్ల క్రితం ఇచ్చిన సెల్‌ఫోన్లు ఎక్కువ పనిచేయడం లేదు. సొంత ఫోనుల్లోనూ ప్రస్తుతం ఉన్న రెండు యాప్‌లు చేస్తున్నారు. కమిషనర్ కేవలం దీనిని ట్రయల్ రన్‌గా చేస్తున్నామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబు తున్నారు. జిల్లా అధికారులు మాత్రం చేయాల్సిం దేనంటూ ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 10 మంది విద్యార్థులను ఫొటో తీస్తున్నా అందులో నాలుగు, ఐదు మంది ఫొటోలు మాత్రమే రికార్డు అవుతున్నాయని, అందుకు మాత్రమే పిల్లలకు సరుకులు ఇస్తు న్నారని చెబుతున్నారు. తీర ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో నెట్ సరిగా పనిచేయడం లేదు. ఇలా ప్రతి రోజూ సెల్‌ఫోన్, నెట్‌వర్క్‌తో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఫేస్ యాఫ్‌ల పేరుతో కొత్త ఇబ్బందులు తెచ్చిపెడుతుందని ఇది తమకు మరంత బారంగా ఉందని అంగన్‌వాడీలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు సరైన సదుపాయాలు కల్పించి, గౌరవ ప్రదమైన జీతం ఇస్తే తాము పనిచేయగలమని చెబుతున్నారు..

జీతం పెంచి, వసతులు కల్పించండి
అంగన్‌వాడీ యూనియన్ నేతలు

ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఫేస్ యాఫ్ అమలు చేస్తామని, కొత్త ఫోన్ లేదా ల్యాప్‌ట్యాప్ ఇచ్చి జీతాలు పెంచాలని అంగన్‌వాడీ వర్కర్‌కు అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుజాతమ్మ, ఎస్‌కె రహేనా బేగం అన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచేయడం లేదని, కొన్ని ప్రాంతాల్లో నెట్ వర్క్ అందుబాటులో ఉండడం లేదని, అలాంటి సమయంలో ఫేస్‌యాప్ అమలు చేయడం కష్టంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం తమకు కొత్త ఫోన్, లేదా ల్యాప్‌టాప్ ఇచ్చి, జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే అనేక పనులు చెబుతూ కనీసం జీతం ఇవ్వడం లేదని, కొత్త ప్రభుత్వం జీతం పెంచకపోగా, కొత్త భారాలు మోపుతుందని విమర్శించారు.





మాట్లాడుతున్న ఎంపి గురుమూర్తి

"కాకాణి"పై కేసులు హాస్యాస్పదం

ఎంపి డాక్టర్ గురుమూర్తి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి: మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు హాస్యాస్పదంగా ఉందని తిరుపతి జిల్లా ఎంపి మద్దెల గురుమూర్తి అన్నారు. సోమవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్‌లో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందనేదానికి నిదర్శనం జిల్లాలో ప్రజల సమస్యలపై మాట్లాడే కాకాణి గోవర్ధన్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడమే అన్నారు. ,న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉందని కాకాణి పై పెట్టిన కేసులు నిలవవని, కూటమి నేతలు నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో ఎక్కడ చూసినా అక్రమ మైనింగ్ చేస్తూ వైసిపి వారు చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాకాణిపై ఇలాంటి చౌకబారు విమర్శలు, కేసులను ప్రజలు అర్థం చేసుకుంటు న్నారన్నారు. సమావేశంలో ఎంఎల్‌సి పి.చంద్రశేఖర్‌రెడ్డి, మేరిగ మురళీ, నెల్లూరు రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని విఆర్‌సి సెంటర్‌లోని ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఉద్యమాలు చేయడమే కాకుండా సమాజంలో సేవా కార్యక్రమాలు సైతం చేస్తుందనేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడమే మంచి ఉదాహరణ అన్నారు. వేసవి కాలంలో విఆర్‌సి సెంటర్‌లోని ఆటో కార్మికులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించి, మొదటి రోజు మజ్జిగను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో ఆటో కార్మికులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

..-కార్మిక దినోత్సవాన్ని పోరాట స్ఫూర్తితో నిర్వహించుకుందాం
-సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు



మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-నెల్లూరు

మేడే దినోత్సవాన్ని,కార్మికుల హక్కులను, చట్టాలను కాపాడుకునేందుకు మే 20వ తేదీన నిర్వహించతలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపు నిచ్చారు. సోమవారం నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సిఐటియు జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన సమ్మెకు సంబంధించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. సిఐటియు విస్తృత స్థాయి జిల్లా సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో కార్మికులు తమ హక్కుల సాధించుకునేందుకు పోరాటం చేయడమే కాకుండా అనేక మంది కార్మికులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారన్నారు. ఎన్నో త్యాగాలు, పోరాటాలు ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకొని రద్దు చేయడమే కాకుండా కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గ మన్నారు. కార్మికులు తమ ప్రాణాలను అర్పించి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి కార్మికులంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మికులు అందరూ కలిసి తమ పోరాట స్ఫూర్తిని చాటుకొనే విధంగా మేడే దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో అన్ని ప్రాంతా లల్లో ఎర్రజెండా ఆవిష్కరణలు చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి 4లేబర్ కోడ్ లుగా మార్పు తీసుకురావడం కార్మికుల మేడకు ఉరితాడు లాంటిదని, దీని ద్వారా కార్మికులు వేతనాలను బేరమాడే శక్తిని, నిరసన తెలిపే హక్కులను కోల్పోతారని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే ఈ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికుల్లో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఇతర పద్ధతుల్లో విరివిగా ప్రసారం చేసి మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్నసమ్మెలో కార్మిక వర్గం యావత్తు పాల్గొని జయప్రదం చేయడానికి నాయకత్వం కృషి చేయాలన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాల వలన కార్మికులు బతుకులు నానాటికి దుర్భరంగా మారుతున్నాయన్నారు. 2016లో మోడీ తీసుకువచ్చిన నోట్లు రద్దు వలన కార్మికులు ఉపాధి కోల్పోయారని, మోడీ ప్రభుత్వం కార్పొరేట్లపై వున్న ప్రేమ కార్మికులపై లేదని, కార్పొరేట్ మిత్రులకు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌక గా కట్టబెడుతున్నారని కార్మికులపై ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుందన్నారు. ఇటువంటి విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గోగుల శ్రీనివాసులు, కె.పెంచల నరసయ్య, జి.నాగేశ్వరరావు, అల్లాడి గోపాల్, కొండా ప్రసాద్, ఎస్.కె రెహానా బేగం, డి.అన్నపూర్ణమ్మ, శివప్రసాద్, సురేష్. రాజా అన్ని రంగాలకు చెందిన సిఐటియు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం: పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని పోకూరు, శాఖవరం, వలేటివారి పాలెం పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.18.60 లక్షలతో కొనుగోలు చేసిన 3 చెత్త ట్రాక్టర్లను ఎమ్మెల్యే నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గతంలో ఎన్నడూ లేని విదంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో చెత్త సేకరణకు సంభందించి ప్రతి ఇంటి నుంచీ డబ్బులు వసూలు చేసేవారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎవరి దగ్గర ఒక్క పైసా కూడ డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్రదేవ్, తహశీల్దార్ అబ్దుల్‌అమీద్, మాదాల లక్ష్మీనరసింహం, సాదు శ్రీలత, పరిటాల భాస్కరరావు, వలేటి నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, కాకుమాని అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం



ప్రజాశక్తి-రాపూరు: ఆగి ఉన్న బైక్‌ను కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు దుర్మరణం చెందారు. ఈసంఘటన పట్టణంలోని తిక్కన వాటిక పార్కు వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..రాపూర్ పట్టణానికి చెందిన గార్లపాటి సురేష్ (27) గంధం సరస్వతి (47) వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లి బైక్‌పై తిరిగి వస్తున్నారు. రాపూర్ నుండి రాజంపేటకు వెళుతున్న కారు ఆగి ఉన్న బైక్‌ను గట్టిగా ఢీకొట్టింది. దీంతో బైక్‌లో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులోని ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేలపై సూచిక బోర్డు..

ప్రయాణికుల అవస్థలు



ప్రజాశక్తి-సైదాపురం : మండలంలోని, రాపూరు, పొదలకూరు క్రాస్ రోడ్డు ప్రధాన కూడళ్లలో సూచిక బోర్డులు లేక ఏ రోడ్డు ఎటు పోతుందో తెలియక ప్రయాణికులు తికమక పడుతున్నారు. కూడళ్లు, మలుపుల వద్ద ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ రహదారుల శాఖ అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. కూడళ్లలో ఉన్న రహదారి ఎక్కడి వరకు వెళ్తున్నది, ఎంత దూరం ఉందనే సమాచారాన్ని తెలుపుతూ సూచిక బోర్డులు ఏర్పాటు చేసే వారు. దీంతో ప్రయాణికులు ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంద్ది సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.

నేలరాలిన మామిడి

రైతు ఆందోళన.. కిలో మామిడి రూ.4

ప్రజాశక్తి-కందుకూరు: పెనుగాలులతో నేలరాలిన మామిడికాయలకు దారుణమైన ధరలు లభిస్తున్నాయి. కందుకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఆదివారం సాయంత్రం తీవ్రమైన గాలులు వీచిన విషయం తెలిసిందే .ఈ గాలుల వల్ల స్వల్పంగా మామిడికాయలు నేలరాలి. ఉలవపాడు లోని పునాస మామిడి మార్కెట్ వ్యాపారులు రాలిపోయిన మామిడి కాయలను సోమవారం కొనుగోలు చేశారు. పచ్చళ్ల తయారీకి ఎగుమతుల కోసం ఈ కాయలను కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ వ్యాపారులు కిలో మామిడికాయలకు కేవలం నాలుగు రూపాయల ధర చెల్లిస్తున్నారు. ఈ ధరలతో కాయల ఏరుడు ఖర్చు, రవాణా ఖర్చులకు రావడం లేదని మామిడి తోటల యజమానులు వాపోతున్నారు. కాయలను వృథాగా పారవేయలేక నా మాత్రపు ధరలకే విక్రయిస్తున్నారు.



విద్యార్థులకు ల్యాప్ ట్యాప్, ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని కోటారెడ్డి నగర్ వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో జరిగిన కాంపిటేటివ్ పరీక్షల్లో ఇన్‌ట్‌సో లెవెల్ టు లో 4వ తరగతి విద్యార్థిని దగ్గు జన్య శ్రీ గ్రాండ్ బహుమతిగా ల్యాప్ టాప్ ను , ఒలంపియాడ్ బ్యాచ్ 8 తరగతి చదువుతున్న కోటి చెల్సియా హర్షల్ మొదటి బహుమతి ట్యాబ్ ను శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం ప్రకటించింది.సోమవారం ఉదయం కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్కూల్ యాజమాన్యం అత్యుత్తమ ప్రదర్శన విద్యార్థులకు దగ్గు జన్య శ్రీ కు గ్రాండ్ బహుమతి గా ల్యాప్ టాప్, కోటి చెల్సియా హర్షల్ ట్యాబ్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ అలానే ప్రతిభ కనబరచాలన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. విజేతలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని శాలువాతో ఘనంగా సత్కరిం చారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రిన్సిపల్ బి. సురేష్, వై అనిల్ కుమార్, జి. శ్రీనివాసరావు జి. బ్రహ్మయ్య తన్నీరు శివయ్య, హాజరత్తయ్య, పి సాయి శ్రీ, సురేష్ నాయుడు విద్యార్థుల తల్లిదండ్రులు టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.



అంబరాన్నంటిన సంబరాలు

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని శ్రీ గౌతమ్ ఐఐటి ,ఒలంపియాడ్ పాఠశాల 18వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. పాఠశాల చైర్మన్ పాలడుగు శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల భవితవ్యం కొరకు అవసరమైన కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మద్దిరాల మాలకొండయ్య మాట్లాడుతూ పట్టుదల కృషి ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలైన సునాయాసంగా అధిరోహించవచ్చని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్స్ మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ ఇంటూరికి ఆహ్వానం

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం కందుకూరు పట్టణానికి చెందిన ఆర్యవైశ్యులు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి ఎంబిఆర్ కళ్యాణ మండపం నిర్వహిస్తున్న అమరజీ శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాలకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అమరజీవి త్యాగ ఫలితంగా తెలుగు రాష్ట్రం ఏర్పడిందని వారిని స్మరించుకోవడం అందరి కర్తవ్యం అన్నారు. కార్యక్రమంలో హారణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున రావు, మురారి శెట్టి సుధీర్ కుమార్, డాక్టర్ చెక్కా వెంకట కేశవరావు, తాతా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని పెద్ద బజారులోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో సోమవారం నిర్వహించిన శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని రమణారెడ్డి పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ ఫుడ్డీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు రావినూతల రాజకుమార్, మణి ఆహ్వానం మేరకు సోమవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.ముందుగా మిస్టర్ ఫుడ్డీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వాహకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు..కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రూబీ, షేక్ రఫీ, షేక్ గౌస్ బాషా, దివి మాధవరావు, తలతోటి మస్తాన్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాలి



నివాళులర్పిస్తున్న సిహెచ్ నర్సింగరావు



కందుకూరులో వైసిపి కార్యాలయంలో



కందుకూరులో కర్తదానం శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



గుడ్లూరులో



లింగసముద్రంలో



వలేటివారిపాలెంలో

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక పథకం ప్రకారం రాజ్యాంగంపై దాడి జరుగుతుందని, ఈ నేపథ్యంలో రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరీపై ఉందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పేర్కొన్నారు. సోమవారం డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని వి.ఆర్.సి సెంటర్‌లోని డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ గొప్ప సామాజిక వేత్త అన్నారు. అత్యంత మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తి అన్నారు. సామాజిక న్యాయం కోసం అట్టడుగున ఉన్న ప్రజానీకాన్ని , యావత్తు దేశాన్ని సైతం ఆయన కదిలించారాన్నారు. దాని ఫలితంగానే భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఏర్పడిందని గుర్తు చేశారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, నాయకులు జి.నాగేశ్వరరావు,ఎ.శ్రీనివాసులు , రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు: డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సోమవారం ఉలవపాడు లో అంబేద్కర్ విగ్రహానికి ,మండల వైసిపి ఆధ్వర్యంలో పలువురు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, కె .శ్రీనివాసులు,ఎ బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో: మండల నాయకులు బొడ్డు ప్రసాద్, రాచగల్లు శివకుమార్, మార్టూరు కోటేశ్వరరావు, చింతల. సింగయ్య పూలమాలలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-లింగసముద్రం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకను మండలంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన లింగసముద్రం పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి యువకులు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. జయంతి సందర్భంగా యువకులు భారీ ఏర్పాట్లను చేశారు.లింగసముద్రంలోని ప్రధాన రహదారులో భారీ ర్యాలీ నిర్వహించి బాణా సంచాలు పేలుస్తూ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామంటూ నినాదాలు చేశారు.భారీ కేకును ఏర్పాటు చేసి కట్ చేశారు. యువతీ యువకులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పలువురు వక్తలు మాట్లాడారు.మాజీ ఎంపీపీ పూరిమిట్ల బాలకోటయ్య, సర్పంచ్ రాఘవులు, షేక్ షఫీ, ఆర్ఐ రమణయ్య, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు,టిడిపి నాయకులు ఆడపా రంగయ్య, గాలికి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మాధవరావు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సీతామహాలక్ష్మి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని బడేవారిపాలెం, పోకూరు, అయ్యవారిపల్లె, వలేటివారిపాలెం శాఖవరం తదితర గ్రామాల్లో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బడేవారిపాలెం, వలేటివారిపాలెం గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నాగేశ్వరరావు పాల్గొన్నారు.కార్యక్రమంలో మాదాల లక్ష్మీనరసింహం, సర్పంచ్లు దార కోటేశ్వరమ్మ, సాదు, శ్రీలత, వలేటి నరసింహం, వలేటి శ్రీధరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరి హృదయాలలో వెలుగొందుతున్నారని కొనియా డారు. తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం సెంట ర్లో అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఆదర్శ ఉపాధ్యాయులు ఇంగిలేల బాలకృష్ణ, ఇస్కపాలెం యూత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరి గాయి.కార్యక్రమంలో ఇంగిలేల పెంచ లయ్య, జెడ్పీటిసి ఎంబేటీ శేషమ్మ, సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్, అంబేద్కర్ విగ్రహానికి భారీ సైజ్ గజమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-గుడ్లూరు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గుడ్లూరులో ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. సిఐ జి మంగారావు, ఎస్ఐ వెంకట్రావు, ఎంపీడీఓ వై వెంకటేశ్వరరావు, ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఓ అరుణ కుమారి, ఎస్సీ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-రాపూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ వెంకట రాజేష్, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

వైసిపి కార్యాలయంలో
ప్రజాశక్తి-కందుకూరు

మాజీ శాసనసభ్యులు ,కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించిన వైఎస్సార్సీపీ నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి,షేక్ రఫీ, రేనమల అయ్యన్న, యరమాల నాగభూషణం, రావులకొల్లు బ్రహ్మానందం, తదితరులున్నారు.

టిడిపి కార్యాలయంలో
ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలోని పోస్టుఆఫీస్ సెంటర్ లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఆయన చూపిన బాట నేటికీ మనకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఐద్వా అద్వర్యంలో నివాళి
ప్రజాశక్తి-కందుకూరు

(ఐద్వా) జిల్లా నాయకులు ఎస్‌కె మున్వర్ సుల్తానా, ఎస్‌కె మల్లికా, ఎం.పద్మ ఎస్‌కె, షాహిదా, సిఐటియు నాయకులు ఎస్ కే సల్మా నివాళులర్పించారు

వాడవాడలా అంబేద్కర్‌కు ఘన నివాళులు



విఆర్‌సి వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్ నివాళులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలోని బిజెపి తీసుకుంటున్న జాతి వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు వారి హక్కులను కోల్పోతున్నారని, వారి నుంచి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని కెవిపిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరి తిరుపాలు మాట్లాడుతూ రాజ్యాంగంలో దేశ ప్రజలందరికీ హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని, అలాంటి మహనీయుని ఆశయాలకు తూట్లు పొడిచేలా కేంద్రంలోని పాలకులు జాత్యహంకార ధోరణిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మైనార్టీలను, దళితులను అణిచివేయాలని లౌకిక రాజ్యాంగానికి ముప్పు తెచ్చేలా చేస్తున్నారన్నారు. దానిని చూస్తూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాట్లాడకపోవడం అన్యాయమని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఈ ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతారని ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవశ్యకత ప్రజలందరిపైన ఉందని, దానికోసం ప్రతిఒక్కరూ ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ ప్రజాసంఘాల నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, గండవరపు శేషయ్య, అల్లాడి గోపాల్, జి.సుధీర్ పచ్చ కిరణ్, నందిపాటి మాలకొండయ్య, డాల్ శ్రీధర్, శ్రీవాణి వెంకయ్య, పొదర్తి మస్తానయ్య, శ్రీవాణి దయాకర్, పసల వెంకటరమణయ్య, శ్రీపతి చిన్న వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సిపిఎం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలించే పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, పరిపాలన సాగిస్తున్నారని, దాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని రాజ్యాంగ హక్కులను రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ వెంకయ్య, పి.తిరుపాలు, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య, జి మధుసూదన్ రావు, నాయకులు రమణయ్య, బాబు రావు, వ్యకాసం రాష్ట్ర నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, నాయకులు మాలపురు రాధాకృష్ణయ్య, కెవిపిఎస్ నాయకులు కె.జాన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో కావలి బ్రిడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జిల్లా నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు పురుషోత్తం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, మున్సిపల్ వర్కర్స్ నాయకులు ఆదినారాయణ, మల్లి అంకయ్య తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి-కావలి : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పలుచోట్ల ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తొలుత పట్టణంలోని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముసునూరు, బుడంగుంట ఇందిరమ్మకాలనీ, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద పట్టణ నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు భారీగా పాల్గొన్నారు.

వైసిపి నాయకులు.. కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నాయకులు కార్యకర్తలు నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కావలి ఇన్‌చార్జి పొదలకూరు కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకుడు ఎల్. సురేష్ బాబు, రాష్ట్ర బిసిసెల్ ఉపాధ్యక్షులు కమలాపురి శ్రీనివాసులు గౌడ్, నియోజకవర్గ మైనారిటీ సెల్ ఇన్‌చార్జి షేక్ రియాజ్, కావలి పట్టణ ఇన్‌చార్జ్ ఏ.మోహనరావు, కావలి రూరల్, బోగోలు, దగదర్తి, అల్లూరు, ఉప్పల తిరుపతిరావు, కంచి వెంకటేశ్వర్లు, కాకాణి చంద్రయ్య, గుడ్ సంపత్ కుమార్, జిల్లా కార్యదర్శి ఎల్ వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మా వాసు, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు పైడి రవీంద్ర బాబు, కావలి టౌన్ ఎస్‌సిసెల్ అధ్యక్షులు శ్రీకాంత్, టౌన్ ఎస్‌టిసెల్ బి.బాలు పాల్గొన్నారు.

బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కందుకూరి వెంకట సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్ కుమార్, కుట్టుబోయిన బ్రహ్మానందం, అంబిపాక కమల, సిరిని నర్సు, అమరా వెంకట సుబ్బారావు, బి.మాల్యాద్రి, మద్దిశెట్టి నరేంద్ర, వాయిగండ్ల వెంకట సుధీర్, మంద శ్రీనివాసులు, నన్నిగంటి సీనయ్య, వల్లపు తిరుపతయ్య, సుందర శెట్టి సుజి, గుడిపల్లి ప్రసన్నకుమార్, మట్ల మల్లికార్జున, మంగమూరి వెంకట్ రెడ్డి, తూమాటి తిరుపతి స్వామి, ఉప్పల ఎల్లయ్య, మర్రిబోయిన అనిత లింగాల ప్రసాద్ రెడ్డి, ఇన్నమూరి సుబ్రమణ్యం, దేవండ్ల రాకేష్, మేడమెట్ల మణిదీప్ నెల్లూరు సుభాష్, రాము యాదవ్ తదితరులు నివాళులర్పించారు.

జనసేన నాయకులు కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీర మహిళ కొప్పుల లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు పొట్లా సాయి, ఉపాధ్యక్షుడు నాగార్జున, ఐటి కో ఆర్డినేటర్ బాలు, నాయకులు మస్తాన్, ఆలా శ్రీహరి, కృష్ణయ్య, ప్రవీణ్, రాజేష్, నాని, మురళి, శశి కిరణ్, శ్రీధర్, మత్యకార అధ్యక్షుడు డాక్టర్ రవి, కమిటీ నాయకులు యానాదయ్య, రాజేంద్రప్రసాద్, బాలు,వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, మునితాత, శివ, గిరి, పోలయ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. చుంచులూరు గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని అనుమసముద్రం అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెల్లూరు రెడ్‌క్రాస్ వారి సౌజన్యంతో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ ఎ.సైదులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బి.ఏడ్లయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అనుమసముద్రం, హసనాపురంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ, దొడ్డ రవి మాదిగ, మండల నాయకులు చాట్ల ఆనంద్ మాదిగ, కప్పల నాగార్జున మాదిగ నివాళులర్పించారు.

అనుమసముద్రం గ్రామ వినాయక సెంటర్‌లో గ్రామపెద్దలు యువకుల ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ఐ సైదులు, స్థానిక విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జి చిన్నయ్య, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు తాటిపర్తి పెంచలయ్య మాదిగ, విఆర్‌ఒ హజరత్తయ్య, స్థానిక విలేకరి హరికృష్ణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

అనంతరం వైసిపి నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్. సందాని భాషా ఆధ్వర్యంలో ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకుడు యస్దాని భాషా, తక్కెడ హజరత్తయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు లక్ష్మయ్య మాదిగ, రవి మాదిగ, ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు, రామాపురం పెంచలయ్య, రాఘవేంద్ర, శశి కుమార్, ఎం హజరత్తయ్య, ఎస్ సురేష్, కప్పల హజరత్తయ్య, బోర్లు మస్తానయ్యా, మహేంద్ర, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలంటూ బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని జొన్నవాడ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎం.వి.శేషయ్య, వైస్ చైర్మన్ లు ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్ నగర కమిషనర్ బాలకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, సిపిఎం నాయకులు పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జొన్నవాడ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సిఐటియు కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, జానీ బాయ్, మునీర్ భాషా, పడవల సుబ్రహ్మణ్యం, పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో భీమ తాటి రమణయ్య, బట్టా విల్సన్ పలువురు నాయకులతో కలిసి బాణా సంచాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కమిటీ సభ్యులు, పలువురు వైసిపి కౌన్సిలర్లు బట్టా ప్రవళిక పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : స్థానిక బస్టాండ్ సెంటర్లో భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎస్‌సిసెల్ అధ్యక్షుడు తాతపూడి లాభాన్ ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావెళ్ల నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, టిడిపి నాయకులు పేరం సుధాకర్ రెడ్డి, పొద మాధవ, వై.మాలకొండ రెడ్డి, గంగవరపు శివరామయ్య, మామిళ్ళపల్లి తిరుపతిరెడ్డి, కొనిగిపోగు వెంగయ్య, నందిపాటి ఆరోను, నూనె ప్రసాద్, సుకుమార్, లోకసాని రవి, బక్క ఆదాం, పీరయ్య, మాలకొండ రాయుడు, కొండే పోగు ప్రసాద్, పోతల రవి, జనసేన మండల అధ్యక్షులు నాయబ్ రసూల్, మేడిద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్‌పి నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దళిత సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వుడ్‌హౌస్ పేట గ్రామం లో టీడీపీ నాయకులు, స్థానికులు అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి ఎస్‌సిసెల్ నాయకులు ఉక్కాల శ్రీనివాసులు, టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులురెడ్డి, టీడీపీ నియోజకవర్గ మహిళా నాయకురాలు మంజుల నాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణా, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ వింజమూరులోని బంగ్లా సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంతి డిఎంహెచ్ఒ కె.మాశిలామణి, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, ఎస్‌సిసెల్ అధ్యక్షులు గంగ పట్ల వెంగయ్య, భూదాల ప్రేమ దాస్, పెద్దన్న, ఆనంద్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రజినీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి శశిరేఖ, ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు : మండలంలోని కరేడు గ్రామంలోని ఉప్పరపాలెంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కెవిపిఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పూలమాలవేసి జోహార్లు అర్పించారు. అనంతరం కెవిపిఎస్ మండల కన్వీనర్ గంజి ప్రసాద్ అధ్యక్షతన సభ జరిగింది. కార్యక్రమంలో గంజి హరికృష్ణ, జీ విష్ణు, సుదర్శి మాల్యాద్రి, సుదర్శి వంశి, జి ప్రేమ్ కుమార్, కొట్టే బ్రహ్మయ్య, గంజి సుధాకర్, కొట్టే విక్రమ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు శాఖ గ్రంథాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి వేడకలను జె.సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో అత్తిపల్లి శ్రీనివాసరెడ్డి, జి శంకరయ్య, రంగారెడ్డి ఉపాధ్యాయులు, ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారాంపురం : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఐవారిపల్లి హరిజనవాడ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిధిలో ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు రత్నం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తహశీల్దార్ సురేష్‌బాబు సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్‌ఐలు, విఆర్‌ఒలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని చౌకచర్ల గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు కూటమి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని దుత్తలూరు తహశీల్దార్ యనమల నాగరాజు పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు కార్యాలయాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో అకాడమిక్ మేటర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ కిషన్ తేజ చెంచు రామయ్య నగర్‌లోని చెంచల బాబు అతిథి గృహంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ గండిపాలెం రోడ్డు సమీపంలో ఎం ఆర్ పి ఎస్, ఎపిఎం ఆర్ పి ఎస్ నాయకులు ఆఫీసర్ కాకి సీనయ్య నల్లిపోగు ప్రసాద్ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జాషువా, బాలగురవయ్య, వ్యవసాయ కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ మాధవి, డాక్టర్ మౌనిక, డాక్టర్ సురేష్ రావు, సాయి, మేఘన, ఫిజికల్ డైరెక్టర్ రమణ, విద్యార్థులు, మండల టిడిపి అధ్యక్షులు బయన్న, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మండల ఎస్‌సిసెల్ నాయకులు రాజా, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, దత్తులూరు మాజీ మండల అధ్యక్షులు రవీంద్రబాబు, యువ నాయకులు సందాని ఖాన్‌సా, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాతలకు ఎంఎల్‌ఎ అభినందనలు



ప్రజాశక్తి-కావలి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదాపు 100మంది రక్తదానం చేశారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో అంబేద్కర్ చిత్రపటానికి రెడ్‌క్రాస్ బాధ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ జీవిత విశేషాలను, వారు దేశానికి ప్రపంచానికి అందించిన స్ఫూర్తి గురించి ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ పామూరు శ్రీధర్ వివరించారు. అనంతరం కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు ఎస్‌కె అబ్దుల్ నయీమ్ ఆధ్వర్యంలో పలువురు రక్తదానం చేశారు. ఈ శిబిరంలో నయీమ్ 30వ సారి రక్తదానం చేశారు. బుడంగుంట అంబేద్కర్ కాలనీలో జరిగిన రక్తదాన శిబిరంలో ఎంఎల్‌ఎ పాల్గొని, రక్తదాతలను అభినందించారు. బోగోలు మండలం రామస్వామిపాలెంలో అంబేద్కర్ యువసేన సభ్యులు, ముత్యాలపాడు గ్రామంలో అంబేద్కర్ యువత రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారాయ రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, టీం సివియర్స్ అధ్యక్షులు నల్లిపోగు ప్రణీత్, రోటరియన్ నెల్లూరు రవికుమార్, ఏరియా ఆసుపత్రి సంఘాహుమండలి సభ్యులు పోబ్బా సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు లైసెన్సులు తప్పనిసరి



ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : చేపల గుంటలు సాగు చేస్తున్న రైతులు ప్రతిఒక్కరూ లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల మత్స్యశాఖ అధికారి ఎ.పొట్లయ్య అన్నారు. మండలంలోని పెనుబల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. మొదటిగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మండలంలో 1400 ఎకరాలు ఆక్వా సాగు చేస్తుండగా కొందరికి మాత్రమే లైసెన్సులు ఉన్నాయన్నారు. మిగిలిన వారు కూడా తమ పొలాలను రిజిస్ట్రేషన్ చేయించుకొని తప్పనిసరిగా లైసెన్సులు తీసుకుంటే కరెంట్ సబ్సిడీ, ఉచిత బీమా పథకం ఇంకా కొన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారన్నారు. చేపల గుంటలు సాగు చేసే రైతులు చికెన్ వ్యర్థాలను ఉపయోగిస్తే లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా చేపలగుంటలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. గ్రామసభకు పాల్గొన్న పలువురు కార్యదర్శి ఈశ్వరమ్మ అర్జీలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

అరుగు నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాశక్తి-సీతారాంపురం : మండలంలోని బసినేనిపల్లి మెయిన్ రోడ్డులో ఎంపిపి నిధులతో అరుగు నిర్మాణ పనులకు ఎంపిపి చింతలరెడ్డి పద్మావతి సోమవారం శంకుస్థాపన చేపట్టారు. అరుగు నిర్మాణ పనులు నాణ్యతగా నిర్మించి త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారులను, కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతలరెడ్డి సుబ్బారెడ్డి, కలియుల సతీష్, అష్ఫాక్, ప్రవీణ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం గ్రామంలోని అంబేద్కర్ యువసేన గ్రౌండ్‌లో అంబేద్కర్ యూత్ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు విశ్వనాథరావుపేట సర్పంచ్ గందాని మోజెస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు 31 మంది రక్తదానం చేశారు. అంబేద్కర్ విగ్రహానికి ఉమ్మడి డాక్టర్ కొర్ర చంద్రశేఖర్, బోగోలు సిపిఎం శాఖ సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు నాయకులు, చల్ల నరహరి, అంధులో సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె.అన్వర్ భాషా, దమ్ము భాస్కర్, ఎన్ రామయ్య, రైతు సంఘం నాయకులు భాస్కర్, ఎన్ పాల్ గ్రామంలో కడ్తపల్లి సింహాద్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బోగోలు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఎల్ సుధీర్ బాబు టిడిపి నాయకులు, వైసిపి మండల అధ్యక్షులు మద్దిబోయిన వీర రఘు, ఎ, కె ,సుందర్ రాజ్, మేకల శ్రీను, వైసిపి నాయకులు, బిట్రగుంట వారోల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, కుందుర్తి శ్రీనివాసులు, స్వర్గన్ రాజ్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు.

నిత్యావసరాలు వితరణ



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో సోమవారం ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం, ప్రతినెలా వారి పేరు మీద పోస్టాఫీస్‌లో రూ.1000 నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నిరాదరణకు గురైన పిల్లలను సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకొని ప్రతినెలా వారి జీవనానికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వారి భవిష్యత్తు అవసరాల నిమిత్తం వారిపేరుపై పోస్ట్ ఆఫీస్‌లో ప్రతినెలా రూ.1000 జమ చేయిస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, డాక్టర్ బి.సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు, డాక్టర్ పార్థసారధి రాజు - డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాఫుల్లీ, డాక్టర్ కె.ఆనంద్ కుమార్ - డాక్టర్ బి.మాధవీలత దంపతులకు, పి.పద్మజకు, యమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. పిల్లలందరూ చక్కగా చదువుకోని సహాయం చేస్తున్న దాతలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు అండగా నిలిచిన దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

'వశిష్ట' విద్యార్థులకు ఎంఎల్‌ఎ అభినందనలు



ప్రజాశక్తి-కావలి : ఇంటర్ పరీక్షా ఫలితాలలో కావలి కీర్తి బావుటాను ఎగురవేసిన శ్రీ వశిష్ట జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభను అభినందిస్తున్నానని ఎం.ఎల్.ఎ. దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పుల్లారెడ్డి నగర్‌లోని శ్రీవశిష్ట జూనియర్ కళాశాలలో రాష్ట్ర స్థాయిలోను, పట్టణ స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించిన సీనియర్ ఇంటర్ ఎం.పి.సి.లో 991/1000మార్కులు సాధించిన వేమిరెడ్డి లక్ష్మి హరితను, జూనియర్ ఇంటర్లో 466/470 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ సాధించిన వై.పూజితా చౌదరి లను బొకేలు, బహుమతులు అందజేసి ఘనంగా అభినం దించారు. సీనియర్ ఎంపిసిలో 990 నుండి 981 వరకు అత్యుత్తమంగా ర్యాంకులు తెచ్చుకున్న 13మంది విజేతలను ఎం.ఎల్.ఎ. అభినందించారు చదువును ఇష్టంగా మలచుకుంటే అదృష్టం వరిస్తుందని జీవితం సుఖమయం అవుతుందని ఎంఎల్‌ఎ పేర్కొన్నారు. విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికారు. అలాగే ఎంఇసి, సీనియర్ బై.పి.సి.లో 986 మార్కులతో ప్రథమరాంక్ సాధించిన పి. అక్షిత వర్ష, సీనియర్ సి.ఇ.సి.లో 940 మార్కులు తెచ్చుకున్న జి.సాయి మృదులను, జూనియర్ బైపిసి 428/440 మార్కులతో ప్రథమరాంక్ తెచ్చు కున్న బి.జ్ఞానేశ్వరి, జూనియర్ సిఇసి లో 484/500 మార్కులు, జూనియర్ ఎంఇసిలో 480/500 మార్కులు తెచ్చుకున్న వి.రత్నసిరిరెడ్డి, ఇతర గ్రూపుల్లో ఉత్తమ ర్యాంకులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకునే వయసు ఇదని, ఎక్కడ కష్టపడతామో అక్కడ విజయం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎం.ఎస్.ఆర్. డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ జి.రాజ్ కుమార్ చౌదరి, టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, శ్రీనివాస గురుదేవ్, కళాశాల కరస్పాండెంట్ కోట సురేంద్రా రెడ్డి, ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పలకలు, చీరలు పంపిణీ



ప్రజాశక్తి-కోవూరు : పడుడుపాడులోని గిరిజన కాలనీలో ఎస్‌సి, ఎస్‌టి డివిజనల్ అసోసియేషన్, జెవివి, అంబేద్కర్ జెఎసి నిర్వహణ కమిటీ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలకలు, నోట్‌పుస్తకాలు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రాము, అధ్యక్షులు గోపి, జెవివి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం ఉదయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలగా మునగాల వెంకటరత్నం శ్రేష్టి వారి జ్ఞాపకార్థం నాలం సురేష్, సృజన వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గణపం సుదర్శన్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పరిశీలించారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి



కావలి టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజు సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబు సహకారంతో అభివృద్ధి సంక్షేమం ఎజెండాగా ముందుకు పోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రూ.3,50,59,206 చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. నేడు 26మంది లబ్ధిదారులకు రూ.30,49,714 చెక్కులు పంపిణీ చేశామన్నారు. సిఎం సహకారంతో సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీలో రాష్ట్రంలో కావలి రెండోస్థానం, జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో ఉన్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రోజుకు 18 గంటలు కష్టపడి పని చేస్తున్నారన్నారు. నమోదు చేసుకున్న నెల రోజుల్లోనే సిఎం సహాయనిధి లబ్ధిదారులకు అందిస్తున్న ఘనత టిడిపి ప్రభుత్వానిదన్నారు. ఆరోగ్యశ్రీ కింద అందుబాటులోకి రాని వైద్య ఖర్చులు సిఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు చెక్కులు ఇచ్చామన్నారు. సిఎం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని వెల్లడించారు.

ఇళ్ల యజమానులు జాగ్రత్తలు పాటించాలి



ప్రజాశక్తి-కోవూరు: దూర ప్రయాణాలకు వెళ్లే ఇళ్ల యజమానులు దొంగతనాలు జరగకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సిఐ సుధాకరరెడ్డి, ట్రైనీ డిఎస్‌పి శివప్రియ కోరారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇళ్ళ నుంచి దూరప్రాంతాలకు వెళ్ళే సమయంలో పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారముంటే అనుక్షణం నిఘా పెడ్తామన్నారు. ఇటీవల ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన ముఠా వస్తువులను అపహరించినట్లు గుర్తించామన్నారు. సెల్‌ఫోన్లో ఎలెచ్‌ఎం యాప్‌ను డౌన్‌లోడు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాల్సిందిగా కోరారు.

వక్ఫ్ ఆస్తుల ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన భూమి ఆక్రమణకు గురవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని సోమవారం ఆ భూమి వారసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పీర్లమాన్యం ఆస్తులు సదరు ఎపి వక్ఫ్ బోర్డులో వక్ఫ్‌బోర్డ్ ఆస్తులుగా సర్వే నెంబర్ 864, 865, శ్రీ కొలను గ్రామంలో సర్వేనెంబర్ 409, 410, 425, 426లో ఉన్న భూములు చట్టపరమైన ముత్తవల్లిలా నిర్వహణలో ఉన్నాయి. ఆ ముత్తవల్లీలు చనిపోయినందున సదరు ముత్తవల్లిల వారసులకు తెలియకుండా గ్రామంలో కొంతమంది సదరు ఆస్తులను ఆక్రమించడానికి, ఆ ఆస్తులను తమ ట్రస్టు ఆస్తులుగా అక్రమంగా రిజిస్టర్ ట్రస్ట్ డీ తయారు చేసుకుని సదరు వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను దుర్వినియోగం చేయడానికి ప్రయత్నించారన్నారు. సదరు విషయం వారసులైన తమకు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సదరు అక్రమాలు పైన గత 15యేళ్ల నుంచి ఫిర్యాదు చేసి ఆస్తులు రక్షణ కోసం తగిన చర్య తీసుకున్నామన్నారు. ఈ విషయంపై సదరు జిల్లా వక్ఫ్‌బోర్డు అధికారులు ఎఎస్‌పేట పోలీస్ స్టేషన్‌లో వక్ఫ్ ఆస్తులపై అక్రమాలకు పాల్పడిన వారిపైన ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలియజేశారు.

అభివృద్ధిని ఓర్చుకోలేక నిందలు


ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న టిడిపి నేతలు

టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలల కాలంలో కావలిలో ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్చుకోలేక మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నిందలు వేస్తున్నారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం టిడిపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోతుగంటి అలేఖ్య, తిరువీధి ప్రసాద్, దావులూరి దేవకుమార్, తటవర్తి వాసు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో జర్నలిస్టులను వేరుగా చేసి వారు అన్యాయాలు అక్రమాలకు పాల్పడుతుంటే వార్తలు రాశాడని ఆనాడు జర్నలిస్టు క్లబ్‌ను లేకుండా చేయాలని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టింది గుర్తు లేదా అని ప్రశ్నించారు. ఇన్ని రోజులకు జర్నలిస్ట్ క్లబ్ గుర్తొచ్చి తమపై ప్రెస్‌మీట్ పెట్టి తమపై బురద జల్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని రుద్రకోటకొండ, దగదర్తి ఎయిర్‌పోర్ట్ భూములులో, బిట్రగుంట, అల్లూరు గ్రామాలలో అక్రమంగా గ్రావెల్ ఎత్తి కోట్ల రూపాయలు అమ్ముకున్న వారు మాట్లాడుతుంటే కావలి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆరు కేసులు ఉన్న ఓ రౌడీ షీటర్‌ను అడ్డం పెట్టుకొని, అభివృద్ధి చేస్తున్న తమ ఎంఎల్‌ఎపై పిచ్చి రాతలు రాయించడం సిగ్గుగా లేదా అని అన్నారు. గ్రావెల్ తోలుతున్నారని తమపై నిందలు వేయడం మాని, ఆ గ్రావెల్ ఎక్కడికి తోలుతున్నారో ముందు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఆ గ్రావెల్ తుమ్మలపెంట రోడ్డుకు, మద్దూరుపాడు నుంచి కావలికి వచ్చే రోడ్డు నిర్మాణానికి అన్ని అనుమతులు తీసుకొని తోలుతున్నారన్నారు. కావలిని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎంఎల్‌ఎపై మరోసారి బురద చల్లే ప్రయత్నం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర ఆర్య వైశ్యసంఘ డైరెక్టర్ తటవర్తి వాసు, టిడిపి సీనియర్ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్, శానం హరి, సన్నిబోయిన కమల్, కంచర్ల రఘు, మూగ సురేష్, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిముల నిరసన ర్యాలీ



ప్రజాశక్తి-బిట్రగుంట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డ్ సవరణ బిల్లుకు సిఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన మద్దతు ఉపసంహరించుకొని బిల్లు ఆగిపోయేలా కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.నూరుద్దీన్ పేర్కొన్నారు. మైనారిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శనలో బిట్రగుంట జెఎసి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని జెండా వీధిలోని హామీల మసీదు సెంటర్ నుంచి చిన్న బజారు బర్మా సెంటర్ మీదుగా గాంధీ బొమ్మ వరకు పెద్దఎత్తున ముస్లిములు నల్ల బ్యాడ్జీలు నల్ల చొక్కాలు ధరించి భారీ ర్యాలీ నిర్వహించారని తెలిపారు. బిట్రగుంట జెఎసి సభ్యులు షేక్ నూరుద్దీన్, షేక్ జహీర్, షేక్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం



ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక అగ్నిమాపక శాఖ కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ ప్రారంభించారు. అగ్నిమాపక శాఖలో సేవలందించి అసువులు బాసిన సిబ్బందికి ఘన నివాళులర్పించారు. అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించిన బ్రోచర్‌ను వైద్యాధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారి పెంచలయ్య మాట్లాడుతూ వారోత్సవాలను 14 నుండి 20తేదీ వరకు షాపింగ్ మాల్స్, కళాశాలలు నివాసిత కాలనీలలో మాక్‌డ్రిల్ ప్రదర్శన ద్వారా ప్రజలను చైతన్య పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌గా నామకరణం

ప్రజాశక్తి-సీతారాంపురం



అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నారాయణప్ప పేట ఎస్‌సి కాలనీకి అంబేద్కర్ నగర్‌గా నూతనంగా నామకరణం చేసిన బోర్డును సోమవారం సీతారాంపురం పంచాయతీ సర్పంచ్ కొడవటికంటి భాగ్యకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జ్ఞాపకార్థంగా దళిత కాలనీకి ఆయన పేరు పెట్టడం ఎంతో హర్షిణీయమన్నారు. మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు బొగ్గవరపు రత్నం, మండల మాల మహానాడు సీనియర్ నాయకులు మల్లాపురం చెన్నకేశవులు, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కిరణ్, దళిత నాయకులు దంతిక జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బ్రాహ్మణపల్లి సెక్టార్‌లో బ్రాహ్మణపల్లి, మర్రిపాడు సెక్టార్‌లో ఇర్లపాడు అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహార మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సూపర్‌వైజర్ రాధ పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు బాలింతల్లో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని పౌష్టికాహారంతోనే రక్తహీనతకు చెక్ పెట్టవచ్చన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీలు వెంకటసుబ్బమ్మ, సుబరత్నమ్మ, లక్ష్మమ్మ, ఎడబ్ల్యుహెచ్ శ్రీదేవి, ఇర్లపాడు సెక్టార్‌లో లక్ష్మి మల్లేశ్వరి, సుశీల పాల్గొన్నారు.

ఐఐటిలో సీటు సాధించడమే లక్ష్యం

ప్రజాశక్తి-బిట్రగుంట



ఐఐటిలో సీటు సాధించడమే తన లక్ష్యమని ఇంటర్ విద్యార్థి దుగ్గిరాల పూర్ణచంద్ర పేర్కొన్నారు. బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామం దళితవాడకు చెందిన పూర్ణచంద్ర ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఎంపిసి గ్రూపులో 978 మార్కులతో తన ప్రతిభను చాటాడు. టాపర్‌గా నిలిచిన అతడిని గ్రామస్తులు అభినందించారు.